# <u>కెనడా దాడులను ఖండించిన ప్రధాన మంత్రి</u>

అక్టోబర్ 23, 2014

"ఒట్టావా లో కెనడా పార్లమెంట్ లో జరిగిన కాల్పులు మరియు క్యూబెక్ ఇంకా ఒట్టావా లో కెనడా సైనిక అధికారులపై జరిగిన దాడులను నేను తీవ్రముగా ఖండిస్తున్నాను. పార్లమెంట్ ఒక ప్రజాస్వామ్య మందిరము మరియు ప్రజాస్వామ్య విలువలను నమ్మేవారి హృదయములలో దానికి ఓ ప్రత్యేక స్థానముంటుంది. పార్లమెంట్ పై భయానక తీవ్రవాద దాడిని చవిచూసిన ఓ దేశముగా, ప్రజాస్వామ్యము యొక్క ఉన్నత సంస్థ పై జరిగిన ఈ దాడి వలన కెనడా ప్రజలకు కలిగిన ఆక్రోశమును మరియు వ్యధను పంచుకోంటున్నాము. భారత ప్రజల తరఫున, సైనికుల ప్రాణ నష్టానికి కెనడా ప్రజలకు మా సంతాపమును మరియు ఈ కష్ట సమయములో మా యొక్క సంఘీభావమును నేను తెలియచేస్తున్నాను. కెనడా భారత్ కు ఓ బలమైన భాగస్వామి మరియు ఇరు దేశాల ప్రజల భవిష్యత్తు కొరకు మేము తీవ్రవాదము మరియు ఇతర నేరములు అరికట్టుటకు మా సహకారము మరింత బలోపేతం చేయటాన్ని కొనసాగిస్తాము."